AIDS info net www.aidsinfonet.org

# స్త్రీలు మరియు హెచ్.ఐ.వి

## WOMEN AND HIV

**Fact Sheet No. - 610**

1985 లో ఎయిడ్స్ వ్యాధి స్త్రీలు మరియు ఆడపిల్లలలో 7% మాత్రమే నమోదు అయ్యింది. 2007 సం॥ నాటికి ఆ శాతం 27% గా పెరిగింది. 80% స్త్రీలలో ఈ సంక్రమణ హెచ్.ఐ.వి సంక్రమణం ఉన్న పురుషులతో కామ వికారం ద్వారా మరియు చాలా వరకూ మాదక ద్రవ్యములు ఇంజక్షన్ ద్వారా వాడటం వలన వ్యాపించినది. ఉత్తర, దక్షిణ దేశాలన్నింటిలో కెల్ల అమెరికాలో ఎయిడ్స్ వ్యాధి స్త్రీలలో ఎక్కువగా ఉన్నది, 2005 నాటికి (యుఎస్) అమెరికా జనాభాలో నల్లవారి సంఖ్య 12% అయినప్పటికి, అమెరికాలోనూ నల్లవారు కలిపి ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులయిన స్త్రీలు 64% గా నమోదు అయినది. 611 సమాచారం పత్రం చూడవలెను.

**హెచ్.ఐ.వి వ్యాధి గురించి స్త్రీలు తెలుకోవలసిన విషయాలు:**

స్త్రీలు హెచ్.ఐ.వి. సంక్రమణం వలన ప్రమాదంలో ఉన్నారు.

ఎయిడ్స్ వ్యాధి ఉత్సాహపూరితమైన పురుషులకు వస్తుంది అని చాలా మంది స్త్రీలు అనుకుంటారు. కాని స్త్రీలలో సాంప్రదాయ విరుద్ధమైన కామ వికారాల వలన మరియు ఒకరు వాడిన సూదులు ఇంకొకరు వాడుటవలన ఎయిడ్స్ వ్యాధి వస్తుంది. చాలా మంది స్త్రీలకు హెచ్.ఐ.వి సంక్రమణం వారికి ఎలా వచ్చిందో తెలియదు. ఒకరు కాని ఎక్కువ మంది సంక్రమణం ఉన్న పురుషుల సాంగత్యం ఉన్నదని దీనిని బట్టి తెలుస్తుంది.

పురుషుల నుండి స్త్రీలకు కాని స్త్రీల నుండి పురుషులకు కాని కామ వికారాల వలన హెచ్.ఐ.వి వ్యాధి అంటుకుంటుంది. స్త్రీలకు వైజెనల్ వ్యాధులు ఉన్నప్పుడు లేదా మలద్వారం ద్వారా చేయు లైంగిక సంపర్కం వలన స్త్రీలకు హెచ్.ఐ.వి వ్యాధి ఉన్నప్పుడు, వారు సూది మాదక ద్రవ్యాలు వాడేవారు అయితే, మరియు ఇతర స్త్రీలతో లైంగిక సంబంధం వున్నవారైతే అటువంటి పురుషులకు మరియు వారి బార్యలకు హెచ్.ఐ.వి వ్యాధి సులువుగా వస్తుంది.

**స్త్రీలు హెచ్.ఐ.వి సంక్రమణం నుండి తమని తాము రక్షించుకోగలరు.**

మగవారు నిరోధ్ ఉపయోగించటం వలన స్త్రీకి హెచ్.ఐ.వి సంక్రమణం రాకుండా ఉండే అవకాశం వుంది. (నిరోధ్ ఉపయోగం గురిచంఇ 153 సమాచార పత్రం చూడవలెను) నిరోధ్‌లు సరిగాను, తప్పని సరిగాను ఉపయోగించటం వలన స్త్రీలకు పురుష/లకు చాలా ఉపయోగం ఉంటుంది. పిల్లలు పుట్టకుండా వాడే మాత్రలు కాని, దీని కొరకు వాడే ఇతరములైన వాటివల్ల కాని హెచ్.ఐ.వి రాకుండా ఉండటానికి ఉపయోగపడవు. క్రీములు కాని జిగురు

పదార్ధం లాంటివి స్త్రీలు ఉపయోగించటం వలన హెచ్.ఐ.వి సంక్రమణం రాకుండా ఉండేదానికి ఉపయోగపడవు. (157 సమాచార పత్రం చూడండి) స్త్రీలు హెచ్.ఐ.వి కొరకు పరీక్షలు చేయించుకోవచ్చు. చాలా మంది స్త్రీలు పూర్తి రోగ గ్రస్తులు అయ్యేవరకు లేక గర్భిణి కొరకు పరీక్ష చేయించుకునే వరకు వారికి హెచ్.ఐ.వి సంక్రమణం ఉన్నదని తెల్సుకోరు. హెచ్.ఐ.వి కొరకు పరీక్ష చేయించుకొనక పోవుటవలన స్త్రీలు అనారోగ్యులుగా అవుతారు లేక చనిపోతారు మగవారి కన్నా ముందుగానే కాని వారు పరీక్ష చేయించుకుని వైద్యం తీసుకుంటే మగవారి కన్నా ఎక్కువ కాలం బ్రతుకుతారు. (హెచ్.ఐ.వి పరీక్షల గురించి తెల్సుకునే దాని కొరకు 102 సమాచార పత్రం చూడవలెను.

హెచ్.ఐ.వి వ్యాధి సోకిన తరువాత స్త్రీలలో యోనికి సంబంధించిన సమస్యలు ముందుగా కనిపిస్తాయి. యోని లోపల పుండ్లు, దీర్ఘకాలిక ఈస్టు ఇన్‌ఫెక్షన్, జననేంద్రియం వాపులు వంటివి స్త్రీలలో కనిపించే హెచ్.ఐ.వి లక్షణాలు హార్మోన్స్‌లో మార్పు, గర్భనియంత్రణకు వాడే మందుల వలన మరియు ఆంటీబయాటిక్స్ వలన కూడా ఈ లక్షణాలు కనిపిస్తాయి. హెచ్.ఐ.వి లేదా వేరేదైనా కారణమా అని నిర్ధారించుకొనుటకు వైద్యుడను సంప్రదించండి.

స్త్రీలలో పురుషులకన్నా ఎక్కువగా వివిధ రకములైన ఇతర ప్రభావాలు కనిపిస్తాయి. సాధారణంగా స్త్రీలు పురుషులకన్నా తక్కువ బరువు ఉంటారు, మరియు రక్తంలో మందుల స్థాయి ఎక్కువగా ఉంటుంది. స్త్రీలలో పురుషుల కన్నా ఎక్కువగా చర్మం మీద పుండ్లుపడటం, లివరు సమస్యలు, మరియు శరీర ఆకృతి మారటం లాంటి వుంటాయి. (553 సమాచార పత్రం చూడవలెను) ఎముకల నష్టానికి సంబంధించిన సమస్యలు కూడా ఉంటాయి (557 సమాచారం పత్రం చూడవలెను) హ్యూమన్ పాపిలో వైరస్‌కి సంబంధించిన సమస్యలు కూడా చాలా ఎక్కువగా ఉంటాయి. (510 సమాచార పత్రం చూడవలెను) యాంటీ రిట్రా వైరల్ తెరఫీ వలన కూడా హెచ్.ఐ.వి కి ఏమి ఉపయోగం కనిపించదు.

చాలా మంది స్త్రీలు ఆరోగ్యం, మరియు ఉద్యోగ బాధ్యతలతోపాటు పిల్లల్ని కూడా చూసుకొన వలసి ఉంటుంది. ఈ అధిక బాధ్యత వలన సకాలంలో మందులు తీసుకోవటం, వైద్యం చేయించుకోవటం కష్టం అవుతుంది. అయినప్పటికి సరి అయిన వైద్య సదుపాయం అందుబాటులో ఉంటే వారు సరిఅయిన వైద్యం చేయించుకొనుటకు అవకాశం ఉంటుంది.

**స్త్రీలు మరియు పరిశోధనలు:**

ఎయిడ్స్ సంబంధిత పరిశోధనలలో స్త్రీల సంఖ్య పెరుగుతున్నప్పటికీ అది తక్కువే. స్త్రీలలో హెచ్.ఐ.వి.కి సంబంధించిన పరిశోధనలు జరుగుతూ ఉన్నాయి. వైద్య పరిశోధనలలో స్త్రీలను కూడా పాల్గొనేటట్లు చేయుటకు మందుల సంస్థలు ప్రయత్ని స్తున్నాయి. ఎయిడ్స్‌కి సంబంధించిన పరిశో ధనలు మాత్రమే కాదు, ఇతర వైద్య పరిశోధనలలో కూడా స్త్రీల సంఖ్య తక్కువ ఉండడటం వలన ఇటువంటి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటి వరకు చాలా మందులు స్త్రీల మీద ప్రత్యేకించి పరిశోధించలేదు.

ఒక పరిశోధనలో చాలామంది హెచ్.ఐ.వి పాజిటివ్ స్త్రీలు టీ కణాల సంఖ్య తక్కువగా ఉండటం వలన యాక్సిడెంట్ లేదా దెబ్బలు తగలటం వలన చనిపోవటం జరిగింది. నిరుద్యోగులు అయిన స్త్రీలు, మాదక ద్రవ్యంలు సేవించే స్త్రీలు, మానశిఖ రోగంతో బాధపడే వారు, సూది మందులు తీసుకునే వారు ఎక్కువగా చనిపోతున్నారు.

**స్త్రీలకు కావలసిన వైద్యం:**

హెచ్.ఐ.వి రోగులలో పురుషుల కన్నా స్త్రీలకు చాలా తక్కువగా వైద్య సేవలు అందుతున్నాయి. దీనికి అనేక కారణాలు కలవు. హెచ్.ఐ.వి రోగులయిన స్త్రీల గురించి బాగా అవగాహన ఉన్న హెచ్.ఐ.వి వైద్యుడు మాత్రమే వైద్యం చెయ్యగలడు.

1. స్త్రీలలో జననేంద్రియ వ్యాధులు, పుండ్లు మామూలు స్త్రీల కన్నా ఎక్కువగా చాలా ప్రమాద కరంగా వస్తాయి.

2. స్త్రీలలో ట్రష్ అనే (ఈస్ట్ సంక్రమణ కొరకు 501 సమాచార పత్రం చూడవలెను) వ్యాధి పురుషుల కన్నా 30% ఎక్కువగా వస్తుంది.

3. స్త్రీలలో నెవరోపిన్ మందులు వాడినప్పుడు, పురుషుల కన్నా ఎక్కువగా చర్మ వ్యాధులు వస్తాయి. (431 సమాచార పత్రం చూడండి).

4. కొవ్వు కరుగుతున్న సమయంలో పురుషుల కన్నా స్త్రీలలో రొమ్ము ప్రాంతంలోను, మరియు పొట్టలోను కొవ్వు పేరు కుంటుంది. మరియు చేతులలోను కాళ్ళలోను కొవ్వు ఎక్కువగా కరగదు. క్యాన్సరు ముందు కన్పించే అసాధారణంగా పెరిగే క్యాన్సరు లాంటి కణాలు పురుషులకన్నా హెచ్.ఐ.వి స్త్రీలలో ఎక్కువగా కన్పిస్తాయి. (510 సమాచారం పత్రం చూడవలెను).

**ముగింపు సమాచారం :** హెచ్.ఐ.వి రోగంతో బాధపడే స్త్రీల సంఖ్య ఈ మధ్యకాలంలో పెరుగుతుంది. మున్ముందుగా వ్యాధి ఉన్నదని తెలుసుకుని పరీక్షలతో నిర్ధారించుకొని తొందరగా వైద్యం మొదలు పెట్టుట వలన పురుషులవలెనే స్త్రీలు చాలా కాలం జీవించే అవకాశం ఉన్నది. పిల్లలు కావాలనుకునేవారు మరియు గర్భవతులైన స్త్రీలకు ఇది చాలా అవసరం. ముందుగానే హెచ్.ఐ.వి వ్యాధి ఉన్నదని నిర్ధారించుకొని కావలసి వైద్యం చేయించుకోవటం వలన పుట్టబోయే పిల్లలకి వ్యాధి సోకకుండా కాపాడుకోవచ్చు. మరియు వారి ఆరోగ్యం కూడా జాగ్రత్తగా చూసుకోవచ్చు.

నిరోధ్ వాడటం వలన స్త్రీలకి వ్యాధి సోకకుండా జాగ్రత్త పడవచ్చును. సూది మందు వంటి మాదక ద్రవ్యములు వాడే స్త్రీలు చాలా జాగ్రత్తగా ఉండాలి. జననేంద్రియ వ్యాధులు మరియు ఈస్ట్ సంక్రమణం వంటి వ్యాధుల వైద్యం గురించి వైద్యులను తప్పనిసరిగా సంప్రదించవలెను. కొన్ని సార్లు ఇవి హెచ్.ఐ.వి వలన కలిగే లక్షణాలు అయి ఉండ వచ్చును.

పిల్లలు కావాలనుకున్న స్త్రీలు గర్భవతి కాక ముందే కావలసిన హెచ్.ఐ.వి పరీక్షలు చేయించుకొని అవసరమైన జాగ్రత్తలు తీసుకొనవలెను.